
# పైరసీ

## -నవ్వులాటకాదు

కృష్ణవాణి



''నేనేం పిచ్చోణ్ణి కాదు... తెలీదనుకో వద్దు. ఈ పైరసీ సీడికి వందరూపాయలు వేస్ట్'' తెలివిగా తేల్చి చెప్పాడు రాంబాబు. మా ఫ్రెండ్ యాభైకే కొన్నాడని బొంకాడు.

''నీవే సొల్లెంగో సేర్ సౌ రూపాయామే క్యా మిల్తాహై? కావాలంటే ఇవి తీసుకోండి ట్వంటీ రుపీస్''. 'అరహింతె' భాషలో ఒప్పించే ప్రయత్నం చేస్తున్న సేల్స్ బాయ్. అరవం హిందీ తెలుగు కలగాపులగంగా లిపిలేని మాటల్ని రైలు బోగిలో అంతా ఎంజాయ్ చేస్తున్నారు. దానికి రాంబాబు ఒప్పుకోలేదు. ''అవన్ని నాకెందుకు

ఇంటినిండా వున్నాయి. లాస్ట్ మాట ఎనభైకి దేతే దేవో నైతో నైనై అంతే'' రాంబాబుకూ ఆ భాష అంటుకుంది. విధిలేక యిచ్చినట్లు బేరం ఖరారు చేశాడు వ్యాపారి. డబ్బు యిచ్చే ముందు సీడీని అటూయిటూ మరోసారి పరీక్షగా చూసి వేరేది యిమ్మని అదీ కాదని ఇంకోటి తీసుకొని ఆఖరికి మళ్ళీ మొదట యిచ్చిందే బాగుందని తీసుకున్నాడు రాంబాబు. అయినా తృప్తిలేదు. ''ఏ బహుత్ అచ్ఛా హై సేఠ్'' అని తను సి.డి. వేసుకొని చూసినట్లే చెప్పి తన సూపర్ బజార్‌ని భుజానికెత్తుకొని ముందుకు సాగిపోయాడు వ్యాపారి.

''ఇవన్నీ అంతంతే సార్... మూన్నాళ్ళైనారావు'' పెదవి విరుస్తూ అడక్కనే ఆముదం తాగించాడు రాంబాబుకు ఎదురు సీటు ప్యాసింజరు. ''నాకూ తెలుసు... ఏదో మా నానిగాడు అడిగాడు - ఢిల్లీలో కొనటం మర్చిపోయా''నని సంజాయిషీ చెప్పుకున్నాడు.

''ఇట్లా దొంగ సి.డీలు అమ్మే వాళ్ళని పోలీసులు పట్టుకోరా డాడీ'' తతంగం చూస్తున్న ఎదురు సీటు కుర్రవాడి అనుమానం. వాడి నోరు నొక్కేశాడు వాళ్ళ నాన్న. రాంబాబు అదేమీ విననట్లు కళ్లు మూసుకున్నాడు. తొలిసారిగా దొంగతనం చేస్తూ పట్టుబడిన దొంగలా విలవిలలాడిపోయాడు. మనసు కీడు శంకించింది. ఎక్స్‌ప్రెస్ రైలు వేగం తగ్గటంతో గుండె వేగంగా కొట్టుకొంది. దానికి తోడు రైలు కూడా జొరబడినట్టుంది. మొహం మీద భయాన్ని కప్పిపెట్టుకోవటానికి నవ్వు పులుము కుంటున్నా మూతి సొట్టపోతోంది. లగేజును మరోసారి సర్దుకొని పై బెర్తు పై కెళ్ళి పడుకుని గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

ఢిల్లీ గల్లీలో డి.వి.డి. ప్లేయరు స్మగుల్డుదనే కొన్నాడు. ఇప్పుడు పైరసీ సీ.డీ కొన్నాడు. రైల్లో వీళ్ళందరి ముందూ కొనటమే తప్పు. అయినా దాన్ని కొనటానికి బలమైన కారణమే వుంది. ''ఫూల్.. పిచ్చివాడు కాదు'' తెలుగు సినిమా అది. దక్షిణాది రాష్ట్రాల అభిమాన హీరో, హిందీ విలను, మళయాలం హీరోయినూ, అరవ కామెడియనూ, అమెరికన్ క్యారెక్టరు కవ్విస్తూ నాలుగోసారి తొలిపరిచయం (?) తో మరో హీరోయిన్ ప్రత్యేక పాత్రలో మొత్తానికి ఎడాపెడా తీసిన భారీ చిత్రం అది. నాలుగోసారి తొలి పరిచయం అంటే మొదటి మూడు సినిమాల్లో నటించినా తెరపైకి వచ్చేసరికి ఎందుకో సెన్సార్ తీవ్ర అభ్యంతరంతో ఆమె పాత్ర మాయమయ్యిందట. ఈ సినిమాలో 'ఫుల్'గా వుందని ఫుల్‌గా ప్రచారం ... విడుదల కాకనే అభిమానుల మన్ననలు పొందిన చిత్రం... వారం ముందు నుంచే టిక్కెట్ల అమ్మకాలు డ్యూటీతో ప్రమేయం లేకుండా పోలీసులు తచ్చాట..., అభిమాన సంఘాల అల్లర్లతో ఆ థియేటరు పిచ్చెక్కిన మదమెక్కిన ఏనుగు మీద కల్లుతాగిన కోతులు స్వారీ చేస్తున్నట్టు వుండటం. ఇవన్నీ కారణాలే రాంబాబుకు. కానీ మనసులో పుట్టిన దడ మాత్రం రైలు సవ్వడికి తాళం వేస్తోంది యింకా. రైల్వే పోలీసులు అటూ యిటూ తిరుగుతుంటే తనకోసమే వెదుకుతున్నట్టు అనిపించింది. గట్టిగా కళ్లుమూసుకుని అటు తిరిగి బెర్తుకు బల్లిలా అంటుకుపోయాడు.

తన స్టేషన్ రాగానే రైలు దిగి, బేరమాడకుండానే ఆటో ఎక్కి ఇంటి ముందుకు చేరగానే కాస్త మనసు కుదుటపడింది. ఇంతకు స్మగుల్డుదని మోజుపడి కొన్న డి.వి.డి. ప్లేయరు పనిచేస్తుందా అనే కొత్త గుబులు పుట్టింది. అది డూప్లికేటే అయితే? గుజరీ సామానుకు తరంకాదని తేలితేనో? అనుమానాలు ముసురుకుంటున్నాయి. ఛీఛీ - ఈ భయాల పీడ వదిలించుకోవాలి. అలా ఏమయినా జరిగితే గప్ చిప్‌గా కొనలేదనే చెప్పేయాలి ఇంట్లో ... ఎవడి మొఖానికో గిఫ్టుకింద యిచ్చేసి చేతులు దులుపుకోవాలి. తలలో ఆలోచనలు తడుతున్నంత వేగంగా తలుపు బాదాడు.

''ఎవరది''

కోపంగా తలుపు తీసింది నానమ్మ. ''నీవా ఏంటా బాదుడు తలుపులు విరిగిపోయేలాగా ఇదేనా రావటం ప్రయాణం బాగాసాగిందా'' మందలింపులూ, కుశల ప్రశ్నలు మేళవించి సంధించింది.

''ఆ అంతా బానే'' అని క్లుప్తంగా జవాబిచ్చి ''ఎవరూ లేరా యింట్లో?'' అని ఆరాతీశాడు. అమ్మ సినిమాకి పోయింది పక్కింటి ఆవిడతో. నానిగాడు ట్యూషనూ మీ నాన్నా మార్కెట్టుకు పోయారు. ఇదో నేనొక్కదాన్ని ఇంటికి కాపలా రా నాయనా'' చెప్పుకు పోతుంది నానమ్మ.


ఎవరూలేరు! అంతే కావలసింది రాంబాబుకు. గబగబ బ్యాగు తీసి డి.వి.డి. ప్లేయరు బయటకు తీశాడు. టి.వి.కి అనుసంధానం చేయాలి. అంతా సరిగా వుంటే బతికినట్టే నానమ్మ అందించిన కాఫీ కప్పు పక్కనే పెట్టుకొని అర గంట కుస్తీ పట్టాక ఏదో పని చేస్తున్నట్లే అర్థమయ్యిందే గానీ బొమ్మరాదే? వాడిచ్చిందే సీ.డి. ఏదో మరి? బయటకు తీసిచూశాడు. హు బొమ్మ ఎలాగొస్తుందీ? ఇది హెడ్ క్లీనరయితే? ఇది ఫ్రీ అన్నమాట అనుకోగానే మొహం విప్పారింది.


మనసులో పుట్టిన దడ మాత్రం రైలు సవ్వడికి తాళం వేస్తోంది యింకా. రైల్వే పోలీసులు అటూ యిటూ తిరుగుతుంటే తన కోసమే వెదుకుతున్నట్టు అనిపించింది. గట్టిగా కళ్లుమూసుకుని అటు తిరిగి బెర్తుకు బల్లిలా అంటుకుపోయాడు.

ఎవరో తలుపు తట్టారు.

ఎవరో ఏమిటో మళ్లీ భయం. గబగబ అన్నీ ఆఫ్ చేసి వెళ్లి తలుపు తీశాడు. నానిగాడు ట్యూషన్ నుంచి ''ఏం తెచ్చావ్ అన్నయ్యా నాకు?'' చూడగానే అడిగేశాడు. వాడి కళ్లు హాలంతా వెతికాయి.

'ఏదోలేగాని తలుపేసి రా' అంటూ రహస్యంగా చెప్పి మళ్లీ డి.వి.డి ముందు కూర్చున్నాడు. చల్లారిన కాఫీ కప్పు తన్నబోయి సంబాళించుకున్నాడు. దాన్ని అలాగే అమాంతం తాగేసి హమ్మయ్య ప్రమాదం తప్పింది. అదే ఒలికి పోయుంటే కాఫీ






పోయినందుకూ, బండలు తుడవలేనందుకూ కాదు గానీ డి.వి.డి. ప్లేయరు కాస్తా ''కాఫీ బేకార్'' అయ్యుండేదే.

వి.సి.డీలు లేవా నానీని అడిగాడు. ఎక్కడివన్న వట్టు విడ్డూరంగా చూశాడు నాని. కొత్తగా రైల్లో కొన్న సినిమా సీడి గుర్తొచింది. యస్ రెండూ ఏక కాలంలో చెక్ చేయొచ్చు గదా అనుకోగానే క్షణం సంతోషం. అంతలోకే మళ్ళీ భయం. ఇదింతకూ ఆ సినిమా యేనా? ఆ పేరుతో మరేదో బండబూతు సినిమా కాదుగదా? ఆ ఆలోచనకే వణికిపోయాడు ఇప్పుడు ఎలా?

''పోయి మంచి నీళ్ళు బయట కొళా యిలో పట్టుకురాపో'' పురమాయించాడు నానీని.

వాడు కదలడే? రెండు మూడు మార్లు పోరంగా కదిలాడు విసురుగా. అంతే ఆత్రంగా సి.డి. పెట్టి ప్లేచేశాడు రాంబాబు. కంపెనీ పేరు ఓపన్ క్లోజ్ ప్లే అని అక్షరాలు కనిపిస్తూ తెలుగు సినిమా పేరు పడేవ రకు టెన్షన్ తర్వాత గాఢంగా వూపిరి తీసు కున్నాడు. అనవస రంగా భయపడ్డాను, అనుమానించాను, తనను తాను తిట్టుకొ న్నాడు. నీళ్ల గ్లాసుతో వచ్చిన నానీ తన అభిమాన హీరో పేరు టి.వి. స్క్రీన్ మీద కనిపించగానే గట్టిగా విజిల్ వేశాడు. చెవి మీద, నడుం మీద చేతులు పెట్టుకుని తన్మయ త్వంతో స్టెప్పు వేయబోయాడు గ్లాసులోని నీళ్లన్నీ రాంబాబు మీదికి ఒలికి పోయాయి. ''అయ్యో సారీ అన్నయ్య'' అంటూ ''ఈ సీడి మనదేనా? మనకు మనకేనా? కొన్నావా?'' రాంబాబు కుదుపుతూ. ఆ ప్రశ్నల వర్షంవల్లో తడిసిన శరీరంతోనో వణుకు పుట్టింది. పట్టుమని ఐదు నిమిసాలు సినిమా సాగ లేదు. కరెంటు పోయింది.

> ''మాకెలా తెలుస్తుందనే గదా మీ అనుమానం? మరోసారి కొనండి మీకింకా బాగా అర్థమవుతుంది. ఇలా కొనగానే అలా మీ బెర్తు నెంబరూ బోగీ నెంబరూ నమోద యిపోతాయి. లేదా టాస్క్‌ఫోర్స్ ద్వారా వెంటనే వారిని అరెస్ట్ చేస్తారు. ఇక ఆ పై అన్ని సినిమాలు పోలీస్ స్టేషన్‌లోనే చూపిస్తారు''

''ఇది 'ఫూల్' సినిమా కదూ!'' అన్నాడు నానీ సంబరంగా.

''కాదు ఫూల్ పిచ్చివాడు కాదు'' అన్నాడు రాంబాబు నవ్వుతూ.

''ఎక్కడ కొన్నావ్ అన్నయ్యా'' మరోసారి అడి గాడు నాని.

సూపర్ మార్కెట్ ఎక్స్‌ప్రెస్ రైల్లో అని మాత్రం చెప్పలేదు. ఆ రైల్లో అన్ని రకాల స్మగుల్డు గూడ్సు, దొంగ సరుకూ యధేచ్ఛగా దొరుకుతాయి. ఎలా తెస్తారో? ఏ బ్రాండువి కావాలంటే అవి వెంటనే తెచ్చిస్తారు. వెనకాలే గూడ్సు బండి వస్తుంటుం దేమో తెలియదు.

కరెంటు వచ్చింది.

మళ్ళీ సర్దుకొని డి.వి.డి ప్లే చేశాడు. మరో రెండు నిమిషాలు సినిమా సాగిందంతే. మామూలు దుస్తుల్లో హీరో హాజరయ్యారు విగ్గు లేకుండా చాలా హుషారుగా చలాకీగా వుండే ఆ హీరో కళ్ళు ఎర్రబారి వున్నాయి. తీక్షణంగా చూస్తూ హెచ్చరిస్తున్నట్టు సూటిగా వేలు చూపుతూ

''మీరు ఈ సీ.డిని రైల్లో కొన్నారని మాకు తెలుసు'' హీరో మాటలకు రాంబాబు బుర్ర 'జీరో' అయిపోయింది.

''అవునూ పైరసీ సి.డీల అమ్మకాన్ని ప్రోత్సా హించకండీ అంటే ససేమిరా వినరే? మీరు కొంటున్నందుకే వాళ్ళు రెచ్చిపోతు న్నారు. అందుకే ఈపని మొదలు పెట్టాం. డిజటల్ పద్ధతిలో శాటిలైట్ల ద్వారా సినిమా రిలీజులు వంటివి ఎన్ని చేపట్టినా సాంకేతిక పరిజ్ఞానం పెడదోవ పడుతుంటే మా ప్రయత్నాలు ఏవీ విజ యవంతం కాలేదు అందుకే ఈ పద్ధతి''

''నిజంగా రైల్లో కొన్నావా అన్నయ్యా దొంగ సీ.డినా?'' నానీ ప్రశ్న ములుకుతో గుచ్చినట్టుంది.

మనసులో మాట పసిగట్టినట్లే హీరో చెప్పుకు పోతున్నాడు. ''మాకెలా తెలు స్తుందనే గదా మీ అనుమానం? మరో సారి కొనండి మీకింకా బాగా అర్థమవు తుంది. ఇలా కొనగానే అలా మీ బెర్తు నెంబరూ బోగీ నెంబరూ నమోదయిపో తాయి. లేదా టాస్క్‌ఫోర్స్ ద్వారా వెంటనే వారిని అరెస్ట్ చేస్తారు. ఇక ఆ పై అన్ని సినిమాలు పోలీస్ స్టేషన్‌లోనే చూపిస్తారు''.

రాంబాబు మొహం పాలిపోయింది.

''ఓకే ఓకే జరిగిందేదో జరిగిపో యింది. ఇలా దగ్గరగా రండి మీకో మాట. ఈ విషయం మీకు జరిగినట్టుకాక మీ మిత్రులకో, బంధువులకో జరిగినట్టు కథ అల్లి అందరికీ చెప్పండి. మీ గౌరవాన్ని అభిమానాన్ని కాపాడటం మా ధర్మం. మా హక్కుల్ని, ఆదాయాన్ని రక్షించటం మీదే భారం. పైరసీ సీ.డీలు మాత్రం కొనద్దు. అమ్మే వాళ్ళు ఎదురైతే మాకు ఫోన్ చేయండి. 'ఫూల్' సినిమా చూడాలని వున్నందుకు థ్యాంక్స్. అది విజయవంతంగా ఆడుతున్న థియే టర్ల పేర్లు ఫోన్ నెంబర్లు ఇస్తున్నాం ఈ రోజే టికెట్లు రిజర్వు చేసుకొని హాయిగా చూసి రండి ఎంజాయ్ టేక్ కేర్ బైబై'' సినిమా థియేటర్ల స్క్రోలు వెళు తోంది.

తలుపు చప్పుడైంది.

''పోలీసులేమో?'' నాని గాడి డౌటు.

డి.వి.డి ఆఫ్ అయ్యింది. పైరసి సీడీని విరిచేసి అటకమీద పారేశాడు రాంబాబు. ఆ తరువాతే నానీ తలుపు తీశాడు.

''తలుపు తెరవటం యింత లేటా? ఏం జేస్తు న్నారు'' లోనికివస్తూ అన్నాడు మార్కెట్ నుంచి తిరిగొచ్చిన నాన్న.

అప్పుడే సినిమా ముగించుకొని అమ్మ కూడా తిరిగొచ్చింది.

''ఎప్పుడొచ్చావు రా రాంబాబు ప్రయాణం బాగా సాగిందా? అన్నట్టు రోయ్ రైల్లో వెధవది సీడిలు బీడీలు ఏవీ కొనద్దు. నీవే అస్తమానమూ అటు ఇటు తిరుగుతుంటావు రైల్లో'' అంది అమ్మ.

''అయితే నీవు పోయింది 'ఫూల్' సినిమాకా?'' నానిగాడు అడిగేశాడు.

రాంబాబు తల గిర్రున తిరిగింది.